TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | సంపుటి:-1 | సంచిక:-76 | పేజీలు:-4 | ఆదివారం 22-02-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఎప్పటి లాగే ఇండియా టారిఫ్స్ చెల్లించాల్సిందే !

డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.



డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సుంకాలు విధించే అధికారం అసలు అధ్యక్షుడికి ఉండబోదని, మిగతా 2లో

## వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్

ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం

త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్



ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు మిగతా 2లో

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

ఒప్పందంపై 23 నుంచి చర్చలు

భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.



న్యూఢిల్లీ: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అవి బహుశా మిగతా 2లో

## రాజకీయ ప్రయోజనం కోసం రాహుల్ దిగజారారు



- పార్లమెంట్ సాక్షిగా రాహుల్‌గాంధీ తప్పుడు ప్రచారం
- అంతర్జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు భంగం కలిగించి.. ప్రపంచ దేశాల ఎదుట దేశం పరువు తీయాలని కుట్ర చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికగా వినూత్న ఆవిష్కరణలు, గిన్నిస్ వరల్డ్ రికార్డులు వంటి అంశాలు దేశ ప్రతిష్టను పెంచాయి.
- ఇదే సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన పేరుతో అల్లర్లు సృష్టించారు. మిగతా 2లో

## గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే
# పార్టీ కాంగ్రెస్

ఏఐ వినియోగం, నియంత్రణ తదితరాల కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం

కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలి

రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

వారి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు

రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.

భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు.

### తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాం
### కేంద్రంలో ఏర్పాటు చేయాలి
### ఏఐ యూనివర్సిటీ స్థాపించాలి
### 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు'



పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు.

రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మిగతా 2లో

## తొర్రూర్‌లో ప్రజా తీర్పు బీఆర్ఎస్‌కే



- చైర్మన్ ఎన్నికపై కోర్టులో పోరాటం
- కాంగ్రెస్‌పై హరీష్ రావు ఫైర్... మళ్లీ బీఆర్ఎస్ చైర్మన్ తీసుకొస్తాం
- తొర్రూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 9 మంది కౌన్సిలర్లకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఘనంగా సన్మానం చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా తీర్పు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వచ్చిందని, ప్రజలు తమ పార్టీకి పట్టం గట్టారని హరీష్ రావు పేర్కొన్నారు.

తొర్రూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 9 మంది కౌన్సిలర్లకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఘనంగా సన్మానం చేశారు. మిగతా 2లో

## 'అమెరికన్లను సంతృప్తిపరచడానికి మన అన్నదాతలను ఎందుకు బలిచేశారు?

### ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుంది

ఒత్తిళ్లతోనే మోదీ అమెరికాకు దాసోహం: రాహుల్‌పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కి ఊరట లభించింది.

మహారాష్ట్ర లోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది

మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. జరిగిన విచారణకు రాహుల్‌గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు.



ఒత్తిళ్లతోనే మోదీ అమెరికాకు దాసోహం: రాహుల్‌పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కి ఊరట లభించింది. మహారాష్ట్ర లోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహాత్మాగాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని 2014లో మిగతా 2లో

## రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని ప్రోత్సహించకూడదు



ఏఐ అంటేనే భయమేస్తోంది

ఏఐని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో: వెంకయ్యనాయుడు ఆందోళన

విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాలన్న మాజీ ఉప రాష్ట్రపతి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మిగతా 2లో

## ఈ ప్రాజెక్టుతో వలసలకు
# అడ్డుకట్ట పడుతుంది

### సరిహద్దు గ్రామాల ప్రగతికి పెద్దపీట

1,954 సరిహద్దు గ్రామాల సమగ్రాభివృద్ధి

అస్సాంలో వైబ్రాంట్ విలేజ్ ప్రోగ్రామ్ రెండో దశ ప్రారంభం

అక్రమ చొరబాట్లను సహించబోమని స్పష్టీకరణ



నథాన్‌పూర్: దేశ సరిహద్దుల వద్ద వలసలు, చొరబాట్లను నివారించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత...

## ముట్టడికి కాంగ్రెస్ యత్నం



- కాటిపల్లి వెంకటరమణారెడ్డి, షబ్బీర్ అలీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు
- ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం
- అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు
- రంగంలోకి దిగి కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు మిగతా 2లో

## ఎప్పుడు, ఎక్కడ నిరసన తెలపాలన్న విషయంలో
# బాధ్యత అవసరం

రేవంత్ సర్కార్ చేతకాని పాలనకు పరాకాష్ట

ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనకు ఏడాది.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 వేదికగా యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

ఇలాంటి గ్లోబల్ వేదికలను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా ఆయన అభివర్ణించారు

అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను ప్రపంచానికి చూపించే వేదికలు అని కేటీఆర్ తెలిపారు.

అలాంటి వేదికలపై రాజకీయ నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు.

### సమయం సందర్భం ఉండక్కర్లేదా?
### ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ విమర్శలు
### కాంగ్రెస్‌లో ద్వంద్వ వైఖరి

ప్రజాస్వామ్య దేశంలో అభిప్రాయ భేదాలు సహజమే అయినప్పటికీ.. ఎప్పుడు, ఎక్కడ నిరసన తెలపాలన్న విషయంలో బాధ్యత అవసరమని అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలన్నారు. వీటికి అంతర్జాతీయ సమ్మిట్ మాత్రం అనుకూలమైన స్థలం కాదని పేర్కొన్నారు.



ఎస్ - ఎల్‌బీసీ దుర్ఘటనకు ఏడాది.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 వేదికగా యూత్ కాంగ్రెస్ మిగతా 2లో

## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు



- ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన
- పరీక్షలు బాగా రాయలేనని ఆందోళన వద్దన్న కవిత
- పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య మిగతా 2లో

## ఎప్పటి లాగే ఇండియా టారిఫ్స్ చెల్లించాల్సిందే !

ఇప్పటి వరకు వసూలు చేసిన వాటిని తిరిగి ఇచ్చేయాలని ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు.అయితే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భేఖాతరు చేస్తున్నారు.టారిఫ్స్ కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావం ఇండియా-ఖా ట్రేడ్ ఒప్పందంపై ఉండబోదని తాజాగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఒప్పందంలో ఎలాంటి మార్పు ఉండబోదని కుండ బద్దలు కొట్టి చెప్పారు. యధావిధిగా అమెరికాకు ఇండియా సుంకాలు చెల్లిస్తుందని కీలక ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప జెంటిల్మెన్ అంటూ వ్యాఖ్యానించారు. తన వ్యతిరేకుల కంటే చాలా తెలివైన వ్యక్తి అని కొనియాడారు. కానీ మనల్ని ఆయన మోసం చేస్తున్నారని... అందుకే డీల్ చేసుకున్నట్లు తెలిపారు. అమెరికాకు ఇండియా టారిఫ్స్ చెల్లిస్తుంది... కానీ ఇండియాకు మాత్రం అమెరికా చెల్లించబోదని మరో బాంబు పేల్చారు ట్రంప్.అటు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది న్యాయమూర్తులు విదేశీ ప్రయోజనాలకు ప్రభావితం అయ్యారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కోర్టులోని కొంతమంది సభ్యులను చూసి సిగ్గు పడుతున్న అంటూ ఫైర్ అయ్యారు. వాణిజ్య ఎజెండా నుంచి వెనక్కి తగ్గేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఇంకా బలమైన పద్ధతులు తనకు తెలుసు అని వార్నింగ్ కూడా ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అన్ని దేశాలపై పది శాతం అదనంగా సుంకం విధించేందుకు కూడా ట్రంప్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారంభించింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఈ సేవలు ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి.బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

ఈ వారమే జరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల నడుమ మధ్యంతర ఒప్పందం కుదరడం నిజంగా గొప్ప విషయమన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ ఇప్పటికే తమకు స్పష్టమైన హామీ ఇచి?చందని ఆయన చెప్పారు. వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేసేలా భారత్‌తో అమెరికా చురుగ్గా చర్చలు జరుపుతోందని సంకేతాలిచ్చారు. అయితే చమురు సంబంధిత అంశాలపై ప్రస్తుతం ఇంతకంటే లోతుగా చెప్పదలచుకోలేదన్నారు. శుక్రవారం గోర్ ఇక్కడ మీడియాతో మాట్లాడారు. "ఒక్క భారత్ అనే కాదు, రష్యా నుంచి ఏ దేశమూ చమురు కొనుగోలు చేయొద్దన్నదే అమెరికా స్పష్టమైన వైఖరి. ఈ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా స్పష్టతతో ఉన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలతో శాంతి చర్చలకు పూర్తిస్థాయిలో మంగళం పాడాలని ఆయన నిర్ణయించుకున్నారు"అని తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అతి త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్టు గోర్ చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లపై గోర్ వ్యాఖ్యలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్‌తో ప్రస్తావించగా, దీనిపై గతంలో విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. చమురు విషయంలో నిత్యం ఒకటికి మించిన దిగుమతి మార్గాలను భారత్ అందుబాటులో ఉంచుకుంటుందని గత వారం మిస్రీ స్పష్టం చేయడం తెలిసిందే. ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం తాలూకు చట్టపరమైన అంశాల ఖరారుకు భారత్, అమెరికా ఉన్నతాధికారుల బృందం సోమవారం చర్చలు జరపనుంది. ఇవి అమెరికాలో మూడు రోజుల పాటు కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత బృందానికి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి దర్పణ్ జైన్ సారథ్యం వహిస్తున్నారు. చర్చలు పూర్తయి అంతా కొలిక్కి వచ్చిన అనంతరం ఒప్పందంపై మార్చిలో సంతకాలు జరుగుతాయని భావిస్తున్నారు.

## రాజకీయ ప్రయోజనం కోసం రాహుల్ దిగజారారు

అంతర్జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు భంగం కలిగించి.. ప్రపంచ దేశాల ఎదుట దేశం పరువు తీయాలని కుట్ర చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికగా వినూత్న ఆవిష్కరణలు, గిన్నిస్ వరల్డ్ రికార్డులు వంటి అంశాలు దేశ ప్రతిష్టను పెంచాయి. ఇదే సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన పేరుతో అల్లర్లు సృష్టించారు. కొందరు కార్యకర్తలు సమ్మిట్ వద్ద అర్ధ నగ్నంగా నిరసన తెలపడం అంతర్జాతీయ వేదికపై దేశ ఇమేజ్ దెబ్బతీశారని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ లాభాల కోసం దేశాన్ని ప్రపంచ వేదికపై చిన్నబుచ్చే చర్యలు చేయకూడదు. ఈ సోయి కాంగ్రెస్?లీడర్లకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాభివృద్ధిని ప్రతిబింబించే ఇటువంటి కార్యక్రమాల్లో హుందాతనం ప్రదర్శించాల్సింది పోయి, రచ్చ చేయడం సిగ్గులేని చర్య అన్నారు. రాజ్యాంగం మార్చబోతున్నారని, రిజర్వేషన్లు తీసేయబోతున్నారని దిగజారి రాహుల్?గాంధీ విమర్శలు చేస్తున్నారు. వాస్తవాలకు విరుద్ధంగా, ప్రజలను తప్పుదారి పట్టించారు. విదేశాలకు వెళ్లిన ప్రతీసారి రాహుల్?భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని, పౌర హక్కులను కాలరాస్తున్నారని దేశ గౌరవాన్ని మంటగలిపే ప్రయత్నం చేస్తున్నారు.ఏఐ సమ్మిట్ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు ఏమాత్రం క్షమార్హమైన చర్య కాదు. ఈ సంఘటన కాంగ్రెస్?పార్టీలో ఉన్న నిరాశ, నిస్పృహకు అద్దం పడుతోంది. ఢిల్లీ విస్తీర్ణం ఉన్నంత మేరకు చైనా భారత భూమిని లాక్కొందని పార్లమెంట్?సాక్షిగా రాహుల్?గాంధీ తప్పుడు ప్రచారం చేశారు. దాన్ని ఎక్స్ ఆర్మీ చీఫ్ నరవణె ఖండించారు. అలాంటి అంశం ఎక్కడా లేదన్నారు. కాంగ్రెస్? పార్టీ స్వార్థ రాజకీయాల కోసం దేశ గౌరవాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశం కోసం పనిచేస్తున్న ఎంతో మందిని అగౌరవ పరిచేలా రాహుల్?తీరు కనిపిస్తున్నదన్నారు. దేశంలో ఉన్న జెన్?జీ (యువత) ఆకాంక్షలకు వ్యతిరేకంగా కాంగ్రెస్? నాయకులు ప్రవర్తిస్తున్నారు. వీళ్లు కొన్ని రోజులు పాకిస్తాన్‌కు అనుకూలంగా, కొన్ని రోజులు చైనాకు అనుకూలంగా మాట్లాడి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ దేశంలో ఉన్న టాప్? 100 కంపెనీలు ఇందులో పాల్గొన్ని లక్షల కోట్లు పెట్టుబడులు పెడతామని ముందుకు వస్తుంటే ప్రతిపక్ష పార్టీ అడ్డుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. దేశం అభివృద్ధి చెందకూడదని కాంగ్రెస్?కుట్రలు చేస్తోంది.

## తొర్రూర్‌లో ప్రజా తీర్పు బీఆర్ఎస్‌కే

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా తీర్పు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వచ్చిందని, ప్రజలు తమ పార్టీకి పట్టం గట్టారని హరీష్ రావు పేర్కొన్నారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు హక్కును ఉపయోగించిన రోజే చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా, మరుసటి రోజుకు వాయిదా వేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమని విమర్శించారు. ఈ అంశంపై కోర్టులో పోరాడి మళ్లీ బీఆర్ఎస్ చైర్మన్‌ను తీసుకువస్తామని స్పష్టం చేశారు.తొర్రూర్‌లో చైర్మన్ ఎన్నికల సందర్భంగా 1400 మంది పోలీసులను మోహరించడం చరిత్రలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. రైతులకు రైతుబంధు ఇవ్వలేని ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి పాలన చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

## కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత... ముట్టడికి కాంగ్రెస్ యత్నం

బీజేపీకి చెందిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డిలోని ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎమ్మెల్యేకు మద్దతుగా బీజేపీ కార్యకర్తలు తరలి వచ్చారు. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మహేందర్ రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.గత కొన్ని రోజులుగా వెంకటరమణారెడ్డి, షబ్బీర్ అలీలు కామారెడ్డి అభివృద్ధి, అవినీతిపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడంతో, తాను చర్చకు సిద్ధమని కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రకటించారు. కామారెడ్డిలో ఏం జరిగిందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే తాను చర్చకు వస్తానని చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడంతో ఉద్రిక్తత ఏర్పడింది.

## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు.ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

## గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్

మెరుగుపరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారుప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కృత్రిమ మేధ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని అన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు.మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని అన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానవ మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని చెప్పారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని సూచించారు.దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని నొక్కిచెప్పారు.

## ఎప్పుడు, ఎక్కడ నిరసన తెలపాలన్న విషయంలో బాధ్యత అవసరం

నాయకులు నిరసన చేపట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి గ్లోబల్ వేదికలను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యగా ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను ప్రపంచానికి చూపించే వేదికలు అని కేటీఆర్ తెలిపారు. అలాంటి వేదికలపై రాజకీయ నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అభిప్రాయ భేదాలు సహజమే అయినప్పటికీ.. ఎప్పుడు, ఎక్కడ నిరసన తెలపాలన్న విషయంలో బాధ్యత అవసరమని అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలన్నారు. వీటికి అంతర్జాతీయ సమ్మిట్ మాత్రం అనుకూలమైన స్థలం కాదని పేర్కొన్నారు.ఇక ఏఐ సమ్మిట్‌లో తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఒకే వేదిక వద్ద శుక్రవారం జరిగిన ఈ రెండు సందర్భాలు రాహుల్‌గాంధీకి రేవంత్‌రెడ్డి ఏ స్థాయిలో గౌరవం ఇస్తున్నారో మరోసారి తెలియజెప్పాయి. ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. ఏపీ సీఎం చంద్రబాబు ఎలాగూ ఈ సదస్సుకు హాజరయ్యారు. అక్కడితో ఆగకుండా అదే వేదిక మీది నుంచి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సమ్మిట్‌ను రాహుల్‌గాంధీ వ్యతిరేకిస్తున్నారనే ఆలోచనే లేకుండా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు అద్భుతం.. బ్రహ్మాండం అనేలా కొనియాడారు.ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై రేకెత్తుతున్న ఆందోళనలను రేవంత్‌రెడ్డి కొట్టిపారేశారు. అదేమంత పెద్ద సమస్య కాదని, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చుగానీ సరైన రీ-సిల్లింగ్, అప్-సిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం-రాష్ట్రాల సమన్వయంతో 'ఏఐ వార్ రూమ్' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.యూత్ కాంగ్రెస్ నేతలు ఒకవైపు అధికార బీజేపీ నేతల మీద ప్రతి విమర్శలు చేస్తూనే మరోవైపు రేవంత్‌రెడ్డికి తలంటుతున్నారు. జాతీయ కాంగ్రెస్ విధానం ఏమిటి? కాంగ్రెస్ పార్టీ సీఎంగా రేవంత్ వేదిక మీద ప్రసంగించింది ఏమిటీ? అని వారు మండిపడుతున్నారు. రేవంత్‌రెడ్డి మీద తమ అధినేత రాహుల్‌గాంధీ కంటే పక్కన ఉన్న చంద్రబాబు ప్రభావమే ఎక్కువగా కనిపిస్తున్నదంటూ పేరు చెప్పటానికి ఇష్టపడని యూత్ కాంగ్రెస్ నేత ఒకరు మీడియాతో అన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పరువు తీశారని మండిపడుతున్నారు.సరిగ్గా ఏడాది కిందట ఫిబ్రవరి నెలలో ఎస్ఎల్‌బీసీ సొరంగం) కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఇద్దరి మృతదేహాలు వెలికి తీయగా.. మిగతా వారి జాడ తెలియరాలేదు. అప్పట్లో ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ ఘటనలో కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్(దీ=ా) విమర్శలు చేస్తూనే ఉంది. కనీసం చివరిచూపు చూసే అవకాశం లేకుండా కార్మికుల కుటుంబాలను మానసిక క్షోభకు గురి చేసిందని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుఈ ఘటన జరిగి సంవత్సరం పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఏడాది గడుస్తున్నా మృతదేహాల వెలికితీతలో కానీ, సొరంగం పనుల్లో కానీ ఎటువంటి పురోగతి లేకపోవడం రేవంత్ నిర్లక్ష్యానికి, చేతకాని తనానికి నిదర్శనమని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులు కమీషన్లు, కాంట్రాక్టులు, వాటాలపై పెట్టే శ్రద్ధ, ఇకనైనా కార్మిక సంక్షేమం, ప్రజా శ్రేయస్సుపై పెడితే ఇటువంటి విషాదాలు పునరావృతం కావని కేటీఆర్ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ యొక్క సహజ మూర్ఖత్వం కృత్రిమ మేధస్సును మించిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.అంతర్జాతీయ వేదికపై రాజకీయ నాటకాలు తగవని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. శనివారం కాంగ్రెస్ పై వరుస ట్వీట్లతో విమర్శలు గుప్పించారు.

## ఈ ప్రాజెక్టుతో వలసలకు అడ్డుకట్ట పడుతుంది

చేపట్టిన గ్రామీణ జాగృతి కార్యక్రమం(వైబ్రెంట్ విలేజ్స్ ప్రోగ్రామ్)-2ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం అసోంలో ప్రారంభించారు. పాకిస్థాన్, బంగ్లా సరిహద్దులకు ఆనుకొని ఉన్న దేశంలోని 17 రాష్ట్రాల్లోని 334 బ్లాకుల్లో ఉన్న 1,954 గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ పథకం కోసం కేంద్రం రూ.6,900 కోట్లు బడ్జెట్ కేటాయించినట్టు తెలిపారు. రెండో దశ కార్యక్రమంలో అసోంలోని తొమ్మిది జిల్లాల్లో ఉన్న 140 గ్రామాలను ఎంపిక చేసినట్టు వెల్లడించారు. ఇక, అసోంలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సరిహద్దు భద్రతను పట్టించుకోలేదని, దాని వల్లే అసోంలో చొరబాట్లు పెరిగాయని అమిత్‌షా పేర్కొన్నారు. వైబ్రాంట్ విలేజ్ ప్రోగ్రామ్(వీవీపీ) రెండో దశను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్సాంలోని చాచర్ జిల్లాలో ప్రారంభించారు. భారత్--బంగ్లాదేశ్ సరిహద్దును తనిఖీ చేశారు. ఆయన అస్సాంలో పర్యటించారు. వీవీపీ ప్రారంకోత్సవంలో మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుతో వలసలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. మనదేశంలోకి అక్రమ చొరబాట్లను సహించబోమని పునరుద్ఘాటించారు. దేశంలో సరిహద్దు గ్రామాల అభివృద్ధికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వీవీపీ రెండో దశలో భాగంగా 1,954 సరిహద్దు గ్రామాలను అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లో 17 రాష్ట్రాల్లో ఈ గ్రామాలు ఉన్నాయని వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రగతితో ప్రజలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పొట్టచేతపట్టుకొని ఇతర ప్రాంతాలు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సరిహద్దులను ఇష్టారాజ్యంగా తెరిచారని, పొరుగుదేశం నుంచి చొరబాట్లు విచ్చలవిడిగా జరిగాయని అమిత్ షా ధ్వజమెత్తారు. హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం వచి?చన తర్వాత చొరబాట్లకు అడ్డుకట్ట పడిందని స్పష్టంచేశారు. అస్సాంకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిందేమీ లేదని ఆక్షేపించారు. రాష్ట్రంలో బీజేపీ పాలనలో నిత్యం 14 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని, ఇది దేశంలోనే అత్యధికమని వివరించారు. సరిహద్దు గ్రామాలను గతంలో దేశంలోనే చివరి గ్రామాలుగా పరిగణించేవారని గుర్తుచేశారు. అప్పట్లో అవి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని అన్నారు. ఈ పరిస్థితి ఇప్పుడు మారిపోయిందని స్పష్టంచేశారు. సరిహద్దు గ్రామాలు కూడా ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని హర్షం వ్యక్తంచేశారు. వీవీపీ రెండో దశలో భాగంగా అస్సాంలో రూ.6,900 కోట్లతో 140 గ్రామాల రూపురేఖలు మార్చబోతున్నామని తేలి?చచెప్పారు. రాష్ట్రంలో వరదల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టామని అమిత్ షా గుర్తుచేశారు. 2004 నుంచి 2014 దాకా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అస్సాంకు కేవలం రూ.1.28 లక్షల కోట్లు మాత్రమే ఇచి?చందని ఆక్షేపించారు. కానీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో అస్సాంకు ఏకంగా రూ.15 లక్షల కోట్లు ఇచి?చందని స్పష్టంచేశారు. మరోవైపు అమిత్ షా బంగ్లాదేశ్ సరిహద్దును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరిహద్దు వద్ద మర్రి మొక్క నాటారు. సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. బీఎస్ఎఫ్ క్యాంపులో అమర జవాన్ల స్మారకం వద్ద నివాళులరి?పంచారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గత ఏడాది డిసెంబర్ 29 నుంచి అమిత్ షా అస్సాంలో పర్యటించడం ఇది మూడోసారి.

## 'అమెరికన్లను సంతృప్తిపరచడానికి మన అన్నదాతలను ఎందుకు బలిచేశారు?

రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆరెస్సెస్ కేసు వేసింది.మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. జరిగిన విచారణకు రాహుల్‌గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.మహాత్మాగాంధీ హత్య వెనుక సంఘ్ హస్తం ఉందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. దాంతో రాహుల్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ.. అప్పట్లో సంఘ్ కార్యకర్త రాజేష్ కుంటే మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదుచేశారు. ఆ కేసు విచారణలో ఇప్పుడు రాహుల్‌గాంధీకి బెయిల్ మంజూరయ్యింది.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆయన నోరునొక్కారని.. ఒత్తిళ్ల కారణంగానే ఆయన అమెరికాకు సంపూర్తిగా దాసోహమై ఒప్పందానికి అంగీకరించారని ఆరోపించారు. ఈ ఒప్పందంతో భారత్‌కు చాలా తక్కువ లబ్ధి కలుగుతుందని.. అమెరికాకు ఎన్నో ప్రయోజనాలని 'ఎక్స్'లో విమర్శించారు. 'అమెరికన్లను సంతృప్తిపరచడానికి మన అన్నదాతలను ఎందుకు బలిచేశారు? మన చమురు సరఫరాలను అమెరికా నియంత్రించేలా ఇంధన భద్రతపై ఎందుకు రాజీపడ్డారు' అని ప్రశ్నించారు. కాగా.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంతో రైతులపై పడే ప్రతికూల ప్రభావాలను తెలియజేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మేళనాలను నిర్వహించనుంది. ఈ నెల 24న వీటికి శ్రీకారం చుట్టనున్నారు. ఆ కార్యక్రమానికి రాహుల్, ఖర్గే హాజరు కానున్నారు.మహారాష్ట్రలో నమోదైన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం నాడు బివాండీ కోర్టుకు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేష్ కుంటే వేసిన పరువు నష్టం కేసులో కొత్త పూచీకత్తు సమర్పించేందుకు రాహుల్ కోర్టుకు వచ్చారు. రాహుల్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సక్పాల్ పూచీకత్తు ఇచ్చారు. ఇంతకుముందు గ్యారెంటర్‌గా ఉన్న కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ చకుర్కర్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. దీంతో కొత్త పూచీకత్తును కోర్టుకు సమర్పించేందుకు రాహుల్ హాజరయ్యారు. లీగల్ ప్రొసీడింగ్స్‌లో భాగంగా తాజా బెయిల్ బాండుపై రాహుల్ సంతకం చేశారు. ఈ కేసులో కొత్త గ్యారెంటర్‌గా సక్పాల్ కూడా హాజరయ్యారు.రాహుల్ తరపున న్యాయవాది నారాయణ అయ్యర్ మాట్లాడుతూ, బెయిల్ ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో జరగనున్న విచారణలకు రాహుల్ వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి శాశ్వత మినహాయింపు మంజూరైందని, సరైన సమయంలో డిఫెన్స్ సాక్ష్యాలను కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు.

కేసు ఏమిటంటే..

2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ హత్య వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌పై.. రాజేష్ కుంటే పరువు నష్టం కేసు వేశారు. గత ఏడాది అక్టోబర్ 9న కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించామన్నారు. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరం అయిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చామని పవన్ కల్యాణ్ చెప్పారు.గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని ప్రోత్సహించకూడదు

మానవ సంబంధాలు మంటగలిసి పోతాయోమోనని భయమే స్తోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన చెందారు .ప్రస్తుత పరిస్థితుల్లో ఏఐ అనే మాట వింటేనే వణుకుపుడుతోందన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టకుండా ఏఐను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తనకు కృత్రిమ మేధస్సు లేదన్నారు. ఏఐ ఉండకూడదని తాను చెప్పను కానీ.. దానివల్ల వైట్ కాలర్ జాబ్స్ పోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విలువలతో కూడిన కృత్రిమ మేధస్సును అందించాలని సూచించారు. భవిష్యత్తులో అనేక రంగాల్లో చాలా ఉద్యోగాలు పోతాయని, దీనిగురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను మనం మన భావితరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని , మన కట్టు.. బొట్టులకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కులం కన్నా గుణం మిన్న అని పెద్దలు ఊరికే చెప్పలేదని, డిగ్రీల కంటే పరిజ్ఞానమే ముఖ్యమన్నారు. ఇక రాజకీయాల్లో బూతులు మాట్లాడే వ్యక్తుల్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదన్నారు. అలాంటివారిని సమాజం బహిష్కరించాలని హితవుపలికారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, గూగుల్, రీల్స్ కు ప్రాధాన్యం తగ్గించి మంచి సమాజ నిర్మాణానికై మనమంతా కృషి చేయాలని పేర్కొన్నారు. కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు.భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోయే అవకాశం ఉందని, దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వారు ఓడిపోయారని వెల్లడించారు. సమాజం కూడా అలాంటి వాళ్లను బహిష్కరించాలని హితవు పలికారు. రామాయణాన్ని అన్ని పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని అన్నారు.తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించాలని వెంకయ్యనాయుడు సూచించారు. విద్యార్థులు, యువత ప్రతి దానికి గూగుల్ మీద ఆధారపడుతున్నారని, కానీ వారు దీనిని పక్కన పెట్టి బుర్రకు పని చెప్పాలని సూచించారు.ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా తాను స్పష్టంగా సమాధానం ఇస్తున్నప్పటికీ, అదే అంశాన్ని పట్టుకుని సభా సమయాన్ని వృథా చేయడం దుర్మార్గమని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యంగా మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణను ఉద్దేశించి, "చీజ్ ప్యాకెట్లను చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు చీజ్‌కు, నెయ్యికి మధ్య తేడా కూడా తెలియదా?" అని ఎద్దేవా చేశారు.

# నిజామాబాదు లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదు






**నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని నేడు నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ మతాల పెద్దలతో " శాంతి కమిటీ సమావేశం " పోలీస్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపిఎస్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో ఇప్పుడు రాబోయేటటువంటి ఉగాది , హోలీ , రంజాన్ మాసలను దృష్టిలో పెట్టుకొని ఈ శాంతి కమిటీ సమావేశం నర్వహించడం జరుగుతుంది అని, అన్నీ మతాల పండుగలను ప్రతీ ఒక్కరూ శాంతి యుతం గా నిర్వహించుకోవాలని తెలిపారు... రంజాన్ మాసం (2026) ప్రారంభం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం హిందూ, ముస్లిం మత పెద్దలు మరియు ఇతర సామాజిక ప్రతినిధుల తో నిజామాబాద్ జిల్లా గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీక అని , అన్ని మతాల వారు సోదరభావంతో ఉండాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఈ పండుగ వేళ అందరూ శాంతియుతంగా సహకరించాలని కోరారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న మత పెద్దల మాటను మీ కాలనీలలో ఉండే ప్రజలు వింటారు కావున మీరు తెలిపే ప్రతి విషయము సమ్యమానంగా ఉండే విధంగా తెలియజేయాలని తెలిపారు. నిజామాబాద్‌లో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న ఇతర చర్యల గురించి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ( అడ్మిన్) జి. బస్వా రెడ్డి మరియు నిజామాబాదు, ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్ , శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి , మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం , సిఐలు మరియు జిల్లా లోని అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# మంగళంపేటలో ధ్వజారోహణంతో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

## ఫిబ్రవరి 21 నుండి మార్చి 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, **నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** పులిచర్ల మండలం మంగళంపేటలో ప్రసిద్ధిచెందిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 08.00 నుండి 09.00 గంటల మధ్య ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి పెద్ద శేష వాహనంపై స్వామివారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

ఫిబ్రవరి 21 నుండి మార్చి 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు

ఫిబ్రవరి 21 నుండి మార్చి 02 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం 08.00 గం.ల నుండి 09.00 గం.లకు, సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. శనివారం సాయంత్రం 06.00 గం.లకు స్వామి వారు పెద్ద శేష వాహనంపై విహరించనున్నారు.



**వాహన సేవల వివరాలు**

ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం చిన్న శేష వాహనం, సాయంత్రం హంస వాహనం, 23వ తేదీ ఉదయం ముత్యపు పందిరి వాహనం, సాయంత్రం సింహ వాహనం, 24వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం హనుమంత వాహనం, 25వ తేదీ ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం 06.00 గం.లకు కల్యాణోత్సవం, రాత్రి 08.00 గం.లకు గరుడ సేవ, 26వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్ర ప్రభ వాహనం, 27వ తేదీ ఉదయం మోహినీ ఉత్సవం, సాయంత్రం గజ వాహనం, 28వ తేదీ ఉదయం 08.00 గం.లకు రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనం, మార్చి 01వ తేదీన ఉదయం 11.00 గం.లకు చక్ర స్నానం, రాత్రి 07.00 గం.లకు ధ్వజావరోహణం, మార్చి 02వ తేదీ ఉదయం 09.00 గం.లకు పుష్పయాగ మహోత్సవం చేపడుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సూపరింటెండెంట్ శ్రీ వై. నాగేంద్ర ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాహుల్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీ శ్రీ హర్ష, భానుప్రకాశ్, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది

# ఉద్యమకారుల హామీలకు చట్టబద్ధత కల్పించాలి



తిరుమలగిరి **నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేస్తామని ప్రకటించి అట్టి హామీలను శాసనసభలో ప్రత్యేక తీర్మానం ద్వారా చట్టబద్ధత కల్పించాలని సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారులు పాశం యాదగిరి టియుజెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోతి మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నాడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఉద్యమకారుల హామీలను అమలు పరచడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు ఏదో కంటిచూపు చర్యగా రాష్ట్ర మంత్రులు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి హామీలను నెరవేరుస్తామని ప్రకటించడం అది బూటకమేనని అన్నారు మంత్రులు ప్రకటించడం కాదు శాసనసభలో ప్రత్యేక తీర్మానం ద్వారా వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరారు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలలో ప్రధానంగా ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు గుర్తింపు కార్డులు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి హామీలను నెరవేర్చాలని. హామీలను నెరవేర్చకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేసి తమ నిజాయితీ నిరూపించుకోవాలని, లేనిపక్షంలో అన్ని ఉద్యమకారుల సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇందుకోసం ప్రత్యేకంగా నియోజకవర్గ జిల్లా వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి ఉద్యమకారులను చైతన్యం చేస్తామని చెప్పారు అలాగే మండల డివిజన్ జిల్లా కేంద్రాల్లో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు, ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య కారణ కార్యాచరణ సమితి నాయకులు గోధుమల కుమారస్వామి ,డోలక్ యాదగిరి ,రాజేంద్రప్రసాద్ , జానకి రెడ్డి ,సాదం రాజన్న , రాష్ట్ర కమిటీ సభ్యులు బి వెంకటేశ్వర్లు, ఎండి రెహమాన్ అలీ, షేక్ చాంద్ పాషా తో పాటు వివిధ ఉద్యమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ యాప్ ద్వారా ఆన్ లైన్ సిస్టమ్ బంద్ చేసి, రైతులకు పాత పద్ధతి లోనే యూరియా సప్లై చేయాలి

AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య.





నిజామాబాద్ **నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** యూరియా పంపిణీలో ఫోన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సిస్టమ్ ఆప్ చేసి పాత పద్ధతిలో రైతులకు యూరియా అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం లోని అధికారి సౌమ్య కి ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు జిల్లాలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుంది. యూరియా కొరకు రైతులు ఇబ్బందులు, తిప్పలు పడుతున్నారు అని వారన్నారు . ప్రభుత్వం తీసుకోవచ్చిన స్మార్ట్ ఫోన్,పెద్దఫోన్‌లో యాప్ ద్వారా యూరియాను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొమని చెబుతున్న అధికారులు అందరికి పెద్దఫోను ఎక్కడివి అని వారు ప్రశ్నించారు. రైతులకి చిన్న ఫోన్లు ఉన్నాయి. పెద్ద ఫోన్‌తో బుక్ చేసుకొందామన్న అన్ని భూములు ఆన్‌లైన్ లొ ఎక్కలేవు. అందు వల్ల ఉన్న ఫోన్‌లకు భూమి చుయించదు. ఒక వేళ జిల్లాలో ఎక్కడైన ఆన్‌లైన్ బుక్ చేసుకున్న రైతులు సొసైటీలు, పంపిణీ కేంద్రాల వద్ద వెళ్లేలోపు స్టాక్ చూపించిన బస్తాల స్థానంలో 0 చూయిస్తుంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు.. అంత దూరం అవస్థ పడి వెళ్లిన రైతులకు నిరాశ మిగులుతుంది. స్థానికంగా వుండే రైతుకు సమాచారం తెలిసిన వెంటనే బుక్ చేసుకోవడం తెలియక యూరియా దొరకడం లేదు. ముందుగా ఏ మండలం ఏ సొసైటీ పరిధిలో ఉన్న స్థానికంగా ఉన్న రైతులకు అదె విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వరన్నారు.యూరియా స్టాకు చూయించిన కేంద్రంలో పట్టుమని 10 నిమిషాలు కూడా యూరియా బస్తాలు ఉండడంలేదు. అయిపోయిందని బస్తాలు 0 చూయిస్తుంది. దీనివల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నిరాశతో ఇంటికి వెనుదిరుగుతున్నారు అని వరన్నారు.రైతుకు ఈ సమయంలోనే యూరియా అత్యంత అవసరం కావున ప్రభుత్వం ముందుగా తగినంత యూరియాను జిల్లాకు తెప్పించాలని అడిగిన రైతులకు సరిపడ అందజేయాలి. ఈ కొత్తపద్ధతి ఫోన్ యాప్ ఆన్‌లైన్ బుకింగ్ సిస్టమ్ వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున దానిని వెంటనే ఆపివేయాలని వారు ప్రభుత్వని డిమాండ్ చేశారు.పాతపద్ధతిలో రైతులకు పాస్‌బుక్ ద్వారా యూరియాను అందజేయాలి, కౌలు రైతులకు కూడా గ్రామా కార్యదర్శి ధృవీకరణ పత్రం ద్వారా అందజేయాలని వారు ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమం దేశెట్టి సాయిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ.చిన్నయ్య వి.సాయిలు, శంకర్

# ఎంపీ చొరువ తో పత్తి రైతులకు ఊరట

ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్ల గడువు పెంపు



**మంచిర్యాల, నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రక్రియ ఫిబ్రవరి 20న ముగియడంతో పత్తి రైతులు త్రీవ ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూర్,కోటపల్లి,నీల్వాయి ప్రాంతాలలో పత్తి అమ్మకానికి సిద్ధంగా ఉన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సీసీఐ సీఎండి తో మాట్లాడి రైతుల ప్రస్తుత పరిస్థితిని వివరించి ప్రోక్యూర్మెంట్ గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సీసీఐ అధికారులు శనివారం నుండి మరో ఏడు రోజులు అనగా ఫిబ్రవరి నెల చివరి వరకు పత్తి కొనుగోళ్లకు ఎక్స్ టెన్షన్ చేస్తామని వారు అధికారిక ధృవీకరణ కూడా అందించారని తెలిపారు. దీంతో రైతులకు అదనంగా ఒక వారం సమయం చేకూరింది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తమ సమస్యల పరిష్కారానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైతుల క్షేమం కొరకు ఎప్పటికప్పుడు కృషి చేస్తారని తెలిపారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.

# కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ.

జనసేన పార్టీ నాయకులు...



**నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** భీమ్గల్,పట్టణం లోని నేడు భీమ్గల్ మండలంలోని కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సామాజిక బాధ్యతలో భాగంగా, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా భీమ్గల్ జనసేన కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపటి తరానికి నాణ్యమైన విద్యను అందించడమే జనసేనాని ఆశయమని, దానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు దామా నవీన్,రామావత్ తిరుపతి, గుగులోత్ ఓం శ్రీనివాస్, అనిల్,కారేపల్లి గ్రామస్థులు ప్రేమ్,రామ్, పరమేష్, సురేష్, నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూములు పరిశీలించిన మిడ్జిల్ మండల తాసిల్దార్ ఎం స్వప్న





సలీం మిడ్జిల్ **ఫిబ్రవరి 21 స్ఫూర్తి న్యూస్:** మిడ్జిల్ మండల కొత్తపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూములు నిర్మించి రెండు సంవత్సరాలు అయ్యి నోచుకోని. తదితరం ఈరోజు శనివారం మిడ్జిల్ మండల తాసిల్దార్ ఏం స్వప్న పరిశీలించారు. ఆమెతోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంబికా వసంత. డబల్ బెడ్ రూములు పరిశీలించారు. అందులో ఉన్న సమస్యలు. కరెంటు. నీళ్లు వసతి గురించి పరిశీలించారు. వారితోపాటు కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తిరుమలగిరిలో జై భారత్ రణభేరి సభ గోడపత్రిక ఆవిష్కరణ



తిరుమలగిరి **నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జై భారత్ ఆధ్వర్యంలో ఈనెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ (సద్దుల చెరువు హైటెక్ బస్టాండ్ సమీపంలో) నిర్వహించనున్న "జై భారత్ సామాజిక విప్లవ రణభేరి సభ" గోడపత్రిక, కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రణభేరి రాష్ట్ర ఆర్ఓసి కన్వీనర్ కదిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం మాట్లాడుతూ "గాంధీ--అంబేద్కర్ల ఆశయాలు సాధిద్దాం, మనువాదాన్ని, మతోన్మాదాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రణభేరి సభను విజయవంతం చేయడానికి పోరాట సంస్థల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుండు వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, బహుజన న్యూస్ ఛానల్ అధినేత జిలకర కృష్ణాకర్, జై భారత్ ఎస్టీ పోరాట వేదిక భూక్యా శ్రీను నాయక్, జై భారత్ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి పంబాల రాజు, జంబూ రాజ్యం రాష్ట్ర నాయకులు పత్తెపురం యాదగిరి, నాగయ్య, కళాశ్రీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్



తిరుమలగిరి **నిజం న్యూస్ ఫిబ్రవరి 21:** తిరుమలగిరి మండలం కోకియ నాయక తండా గ్రామ సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్ పాఠశాలను సందర్శించి పాఠశాల సమస్యలను తెలుసుకొని , విద్యార్థులను చదివించి వారి నోటు పుస్తకాలను పరిశీలించి, అభినందించి వారిని ఇంకా ప్రోత్సయించాలని ఉపాధ్యాయులకు సూచించినారు, ఈ సందర్భంగా ఎండలు పెరుగుతుండటం వలన ప్రతిరోజు 20 లీ॥ లేదా సరిపోయే విధంగా గ్రామ పంచాయతీ ఫిల్టర్ వాటర్ ను పంపిస్తానని తెలిపారు, అందుకు పాఠశాల తరుపున సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అఖండ 2.. బాలయ్య కెరీర్ లోనే ఇది టాప్!



డిసెంబర్ 5న రిలీజ్ చేస్తారని వార్తలు వస్తుండగా..
ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను కంప్లీట్ చేస్తున్నారు.


గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస హిట్లతో ఫుల్ జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ఆరు పదుల వయసులో కూడా తన సినిమాలతో అలరిస్తున్నారు. యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు. ఇప్పుడు అఖండ-2 మూవీలో యాక్ట్ చేస్తున్నారు. స్టార్ అండ్ మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను.. ఆ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. 2021లో వారిద్దరి కాంబినేషన్ లో వచ్చిన అఖండ.. ఓ రేంజ్ లో హిట్ అయింది. బాక్సాఫీస్ ను ఒక్కసారిగా షేక్ చేసింది. బాలయ్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. దీంతో అఖండ-2 అనౌన్స్మెంట్ రావడమే లేట్.. ఆడియన్స్ తో పాటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్ అయితే వాటిని ఫుల్ గా పెంచేసింది. %ూశ్రీంశీ =ఝుం% - తెలిసి తప్పు చేస్తున్న బన్నీ.. ఫ్యాన్స్ ఫైర్! బాలయ్య, బోయపాటి కాంబోలో మరో బ్లాక్ బస్టర్ లోడింగ్ అని అంతా ఫిక్స్ అయ్యారు. అయితే దసరా కానుకగా సినిమాను సెప్టెంబర్ 25వ తేదీన రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఆ తర్వాత వాయిదా పడుతుందని వార్తలు వచ్చినా రెస్పాండ్ అవ్వలేదు. రీసెంట్ గా అనుకున్నట్లే మూవీ రిలీజ్ పోస్ట్ పోన్ చేశారు. డిసెంబర్ 5న రిలీజ్ చేస్తారని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను కంప్లీట్ చేస్తున్నారు. అదే సమయంలో ఒప్పందాలను ఖరారు చేసుకుంటున్నారు. అయితే అఖండ-2 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను పొందేందుకు పలు ఓటీటీ పడుతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అమెజాన్ దక్కించుకుందని టాక్ వచ్చింది. %ూశ్రీంశీ =ఝుం% - ప్రభాస్ సినిమా కోసం ఆలిమ్ హకీమ్..! కానీ ఇప్పుడు జియో హాట్ స్టార్.. అఖండ సీక్వెల్ రైట్స్ ను సొంతం చేసుకుందని సమాచారం. రూ.85 కోట్లకు దక్కించుకుందని తెలుస్తోంది. సంక్రాంతి సెలవుల సీజన్ లో డిజిటల్ స్ట్రీమింగ్ కు అందుబాటులో ఉండేలా డిసెంబర్‌లో చిత్రాన్ని విడుదల చేయాలని వారు జియో హాట్ స్టార్ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారని వినికిడి. అయితే అదే జరిగేలా ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాగా.. అఖండ-2 డిజిటల్ డీల్.. బాలయ్య కెరీర్ లో అతిపెద్ద ఒప్పందంగా తెలుస్తోంది. ఇటీవల కాలంలో తెలుగు చిత్రానికి జరిగిన అతిపెద్ద డిజిటల్ ఒప్పందాల్లో కూడా ఒకటని చెప్పాలి. ఏదేమైనా డివోషనల్ టచ్ తో యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై పై రామ్ ఆచంట, గోపి ఆచంట గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మరి ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

# జాన్వీ కపూర్ స్థానం గూగుల్-ఏఐ కూడా దొరకలేదా?



**ఎన్టీఆర్ ఇమేజ్ తో సోసోగా ఆడిన చిత్రం. మరి తంగ పాత్ర పరంగానైనా మార్క్ వేసిందా? అంటే అదీ లేదు. అమ్మడి పాత్రకు అందులో పెద్దగా స్కోప్ లేదు.**

బాలీవుడ్ లో జాన్వీ కపూర్ స్థానం ఎక్కడ? ర్యాకింగ్ లో అమ్మడు ఎన్నవ స్థానంలో ఉంది? అంటే గూగుల్ -ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో కూడా వెతుక్కోవాల్సిన పనిలేదు. జాన్వీ బాలీ వుడ్ కి ఎంట్రీ ఇచ్చి ఏడేళ్లు అవుతుంది. ఈ ఏడేళ్లలో జాన్వీ ఏం సాధించిందంటే? ఏం చెబుతాము? అన్నట్లే కనిపిస్తొంది సన్నివేశం. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్ లో తో లాంచ్ అయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ చేసిన సినిమాలు 13. వాటిలో రెండు సినిమాలు గెస్ట్ అపీరియన్స్ లు తీసేస్తే 11. తెలిసి తప్పు చేస్తున్న బన్నీ.. ఫ్యాన్స్ ఫైర్! కలిసి రాని కాలం: మరి వీటిలో ఎన్ని సినిమాలు విజయం సాధించాయంటే? చెప్పడం కష్టమే. ధడక్ యావరేజ్ గా ఆడింది. గుంజన్ సక్సేనా బయోగ్రఫీలో నటించినా వర్కౌట్ అవ్వలేదు. ఓ మంచి ప్రయత్నం చేసిందనే ప్రశంస తప్ప ఆ సినిమా ద్వారా జాన్వీ సాధించింది ఏం లేదు. మిగతా సినిమాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అన్ని ఒకదానికొకటి పోటీ పడి మరీ ఫ్లాప్ రికార్డులు అందించిన చిత్రాలే. టాలీవుడ్ లో దేవర తో లాంచ్ అయింది. ఇక్కడైనా గ్రాండ్ విక్టరీ కొట్టిందంటే? అదీ లేదు. %-%దేవర%-% డివైడ్ టాక్ తోనే నడిచింది. %ూశ్రీంశీ =ఝుం% - ప్రభాస్ సినిమా కోసం ఆలిమ్ హకీమ్..! జాన్వీ బ్రాండ్ ఎక్కడ? ఎన్టీఆర్ ఇమేజ్ తో సోసోగా ఆడిన చిత్రం. మరి తంగ పాత్ర పరంగానైనా మార్క్ వేసిందా? అంటే అదీ లేదు. అమ్మడి పాత్రకు అందులో పెద్దగా స్కోప్ లేదు. పరిమితంగానే తెరపై కనిపించింది. ఓవరాల్ గా మొత్తం సినిమాలన్నింటి లో ఉత్తమ నటి అనే ప్రశంస ఏ సినిమాకైనా దక్కిందా? అంటే అదీ లేదు. కొంత మంది నటీమణులు నటించిన సినిమాలు పెయిలైనా పాత్రల పరంగా తమ ముద్ర వేస్తారు. జాన్వీ ఆవి షయంలో కూడా వెనుకబడే ఉంది.



**‘టాలీవుడ్’ని అభివృద్ధి చేయాలి:** బాలకృష్ణ పెద్ది%-%పైనే ఆశలన్నీ: ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మామ్ ఇమేజ్ తో- డాడ్ ప్రోత్బబ లంతో అవకాశాలు అందుకోవడం తప్ప జాన్వీ సాధించిందేంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల రిలీజ్ అయిన పరమ్ సుందరి కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఈ సినిమా పై జాన్వీ కూడా చాలా ఆశలే పెట్టుకుంది. కానీ అవన్నీ తప్పాయి. ఇక జాన్వీ చేతిలో ఉన్నదిపెద్ది అనే పాన్ ఇండియా చిత్రం ఒక్కటే. ఈ సినిమాతోనైనా కపూర్ బ్యూటీ తన బ్రాండ్ వేస్తుందా? గూగూల్-ఏఐల్లో ర్యాంక్ ను రిజిస్టర్ చేస్తుందా? అన్నది చూడాలి.

# తెలిసి తప్పు చేస్తున్న బన్నీ.. ఫ్యాన్స్ ఫైర్!

**సాయి అభ్యంకర్ చిన్న చిన్న హీరోల సినిమాలకి మ్యూజిక్ ఇవ్వడానికి పనికి వస్తారు.**



అల్లు అర్జున్ ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ అట్లీతో 6 అనే వర్కింగ్ టైటిల్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ముంబైలో ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈ కాంబోలో రాబోయే సినిమాపై ఇండస్ట్రీలో భారీ హైప్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే తాజాగా అల్లు అర్జున్ - అట్లీ కాంబోలో రాబోతున్న సినిమా గురించి ఒక షాకింగ్ వార్త వినిపిస్తోంది. ఇది చూసిన చాలామంది అభిమానులు అల్లు అర్జున్ పై ఫైర్ అవుతున్నారు. తెలిసి తప్పు చేస్తుంటే మండిపడుతున్నారు పైగా ఆ మ్యూజిక్ డైరెక్టర్ వద్దే వద్దు అంటూ అల్లు అర్జున్ ని వేడుకుంటున్నారు. మరి ఇంతకీ అట్లీ - బన్నీ కాంబోలో రాబోతున్న సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎవరు చేయబోతున్నారు అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రభాస్ సినిమా కోసం ఆలిమ్ హకీమ్..! అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్ లో రాబోతున్న సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా సాయి అభ్యంకర్ పేరు ఖరారు అయినట్టు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే సాయి అభ్యంకర్ పేరుని అఫీషియల్ చేయకపోయినప్పటికీ కొన్ని నివేదికలు మాత్రం ఈయన పేరు వైరల్ చేస్తున్నాయి. ఇక ఈ విషయం బయట పడడంతోనే చాలామంది అల్లు అర్జున్ అభిమానులు సాయి అభ్యంకర్ వద్దే వద్దు అంటూ పోస్టులు పెడుతున్నారు. ఎందుకంటే సాయి అభ్యంకర్ అంత ఫేమస్ అయిన మ్యూజిక్ డైరెక్టర్ కాదు..ఒకవేళ అంతగా తమిళ వారిని మ్యూజిక్ డైరెక్టర్ గా పెట్టుకోవాలనిపిస్తే ఆ అవకాశం అనిరుధ్ కి ఇవ్వండి..అంతేగాని ఇలా పేరు ఊరు లేని మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టుకొని పెద్ద సినిమా పరువు తీస్తే ఎలా అని మాట్లాడుకుంటున్నారు. చేస్తున్నారు. ఈ సినిమా నుండి రీసెంట్గా ఊరం బ్లడ్ అనే పాట రిలీజ్ అయింది. అయితే ఈ పాట శ్రోతలను అంతగా ఆకట్టుకోలేదు.అంతేకాదు ఈ పాట ట్రాక్ లో రెగ్యులర్ ట్యూన్ లేకుండా సౌండ్ ట్రాక్ మాత్రమే ఉందని అంటున్నారు. అయితే ఇలాంటి మ్యూజిక్ చిన్న సినిమాలకు చిన్న హీరోలకు చేస్తే పనికి వస్తుంది కానీ అల్లు అర్జున్ లాంటి పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న హీరో సినిమాకు చేస్తే పనికి రాదని,సాయి అభ్యంకర్ ఇచ్చే మ్యూజిక్.. అల్లు అర్జున్ మాస్ అభిమానులకు కనెక్ట్ కాకపోవచ్చని కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తారక్ నమ్మకాన్ని నీల్ నిలబెట్టుకుంటారా? అయితే ఎవరు ఎన్ని చెప్పినా కూడా అట్లీ, అల్లు అర్జున్ ఇద్దరూ సాయి అభ్యంకర్ ని తమ సినిమాకి తీసుకోవాలనే ఆసక్తితోనే ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే చివరి నిర్ణయం కాకపోవడంతో చాలామంది అభిమానులు సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ని రిక్వెస్ట్ చేస్తున్నారు.మీ సినిమాకి పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ ని తీసుకోండి అంటూ పోస్టులు పెడుతున్నారు. మరి చూడాలి అల్లు అర్జున్ అట్లీ కాంబోలో రాబోయే సినిమాకి సాయి అభ్యంకర్ నే మ్యూజిక్ డైరెక్టర్ గా ఫిక్స్ చేస్తారా లేక మరెవరినైనా ఎంచుకుంటారా అనేది ముందు ముందు తెలుస్తుంది.

# దేవుడ్ని నమ్మని నిర్మాత దేవుడి సినిమా తీసి బంపర్ హిట్ కొట్టారు



**ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై.. పెద్దగా ప్రచార అర్భాటం లేని మూవీకి.. టికెట్లు దొరకని పరిస్థితి ఉండటం ఇటీవల కాలంలో చూసింది లేదు. ఆ కొరతను తీర్చింది మహావతార్ నరసింహ మూవీ.**

అద్భుత విజయం ఉత్తనే రాదు. అందుకోసం తీవ్రంగా శ్రమించాలి.కష్టపడాలి. కమిట్ మెంట్ .. నిజాయితీ కలగలిస్తే అద్భుతమైన ఫలితం వస్తుంటుంది. అందుకు నిలువెత్తు రూపంగా ఇటీవల కాలంలో సూపర్ హిట్ చిత్రంగా.. వందల కోట్ల కలెక్షన్లను కొల్లగొట్టిన మూవీ ‘మహావతార్ నరసింహ’.ఈ కన్నడ డబ్బింగ్ సినిమాకు మొదట్లో పెద్దగా థియేటర్లే లేవు. అయితే.. అనూహ్య రీతిలో కలెక్షన్ల వరదతో స్క్రీన్ల సంఖ్య భారీగా పెరిగిన పరిస్థితి. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై.. పెద్దగా ప్రచార అర్భాటం లేని మూవీకి.. టికెట్లు దొరకని పరిస్థితి ఉండటం ఇటీవల కాలంలో చూసింది లేదు. ఆ కొరతను తీర్చింది మహావతార్ నరసింహ మూవీ. షాకింగ్ నిజం ఏమంటే.. ఈ దేవుడి సినిమా తీసిన దర్శక నిర్మాత అశ్విన్ కుమార్ జీవితంలో దేవుడ్ని అస్సలంటే అస్సలు నమ్మరన్నది తెలిస్తే నమ్మాలనిపించదు. కానీ.. ఇది నిజం. యానిమేషన్ సినిమా.. అందునా దేవుడి సినిమా అంటే.. అదెంత రిస్కు అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నలబై కోట్లతో తీసిన ఈ మూవీకి ఏకంగా రూ.282 కోట్ల కలెక్షన్లు రావటం.. ఇప్పటికి కొన్ని స్క్రీన్లతో ఈ సినిమా రన్ అవుతోంది. %ూశ్రీంశీ =ఝుం% - తెలిసి తప్పు చేస్తున్న బన్నీ.. ఫ్యాన్స్ ఫైర్! ఐదేళ్ల పాటు వీరు పడిన కష్టానికి తగిన ఫలితాన్ని తాజాగా అందుకున్నారు. మొదటి సినిమాతో అదిరే కలెక్షన్లతో భారీ సక్సెస్ సినిమాను తీసిన క్రెడిట్ ను అశ్విన్ కుమార్ సొంతం చేసుకున్నారు. అయితే..ఈమూవీని నిర్మించే వేళలో ఎదురైన సవాళ్ల గురించి తెలిసినప్పుడు మాత్రం.. అద్భుత విజయానికి వంద శాతం అర్హులన్న భావన కలుగక మానదు. చిన్నప్పటి నుంచి అశ్విన్ కుమార్ కు దేవుడు అంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. వీఎఫ్ఎక్స్ రంగంలో ఉన్న అనుభవంతో ఢిల్లీలో క్లీం పేరుతో వీఎఫ్ఎక్స్ స్టూడియోను ప్రారంభించిన అశ్విన్.. మెక్ డొనాల్డ్స్.. మారుతి.. లెనొవా.. ఎరోస్ ఇంటర్నేషనల్ లాంటి పెద్ద సంస్థలకు పని చేశారు. కొన్నేళ్ల క్రితం భగవద్గీత చదవటం మొదలైనప్పటి నుంచి అందులో ఆసక్తితో పాటు.. క్రిష్ణ భక్తుడిగా మారాను. అలా ఐదేళ్ల క్రితం ప్రహ్లాదుడు.. నరసింహస్వామి కథను సినిమాగా తీయాలనిపించిందని చెబుతారు. ప్రభాస్ సినిమా కోసం ఆలిమ్ హకీమ్..! ఈ సినిమా కోసం తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోతుందని అశ్విన్ ఆయన సతీమణి శిల్పా భావించారు. పెళ్లికి ముందు శిల్ప లండన్ లో పని చేసి బాగానే ఆర్జించారు.దీంతో..వీరి వద్ద ఉన్న ఆస్తులు.. బ్యాంకు బ్యాలెన్స్ తో తాము అనుకున్నది అనుకున్నట్లుగా పూర్తి చేయొచ్చని మహావతార్ మూవీని షురూ చేవారు. అయితే.. అనూహ్య రీతిలో పెరిగిన బడ్జెట్ తో కోట్లకు కోట్లు అవసరమయ్యాయి. ఇన్వెస్టర్లను వెతకాల్సి వచ్చింది. ఈ క్రమంలో వందకు పైగా ఇన్వెస్టర్లను.. నిర్మాతల్నీ కలిసినా ప్రయోజనం లేకపోయింది. ఓవైపు ప్రయత్నాలు చేస్తూనే.. మరోవైపు ఫిక్సెడ్ డిపాజిట్లు పూర్తిగా ఖాళీ అయ్యాయి. ఇష్టంగా కట్టుకున్న ఇంటిని తాకట్టు పెట్టేశాం. నగలు.. కారు.. ఇలా అన్నింటినీ అమ్మేశాం. తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు సరిపోలేదు. చివరకు శిల్ప కూడా తన పుట్టింటి వారి ఆర్థిక సహకారాన్ని తీసుకున్నారు. అయినా సరిపోలేదు.

**‘టాలీవుడ్’ని అభివృద్ధి చేయాలి:** బాలకృష్ణ దేవుడి సినిమా ఆడే పరిస్థితి లేదని భయపెట్టేవారని.. చివరకు ఏమీ పాలు పోలేని పరిస్థితుల్లో.. సినిమా పోయినా ఫర్లేదు.. తిరిగి యానిమేషన్.. వీఎఫ్ ఎక్స్ పనులు చేసుకుందామని తామిద్దరం డిసైడ్ అయినట్లు అశ్విన్ కుమార్ చెబుతారు. ముంబయికి చెందిన అపార్ గ్రూపు సంస్థ సినిమాకు పెట్టుబడి పెట్టేందుకు రావటం.. సినిమాను మార్కెట్ చేయటానికి హొంబలె సంస్థ (కేజీఎఫ్.. సలార్) సంస్థ ముందుకు రావటంతో ఈ మూవీ జులై 25న రిలీజ్ అయ్యింది. మొదటి పది రోజుల్లోనే రూ.100 కోట్ల కలెక్షన్లను సాధించిన ఈ సినిమా ఇంకా థియేటర్లలో సందడి చేస్తూనే ఉంది. ప్రస్తుతానికి రూ.282 కోట్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి యానిమేషన్ మూవీగా నిలిచింది. కష్టం ఊరికే పోదంటారు. అందుకు నిలువెత్తు నిదర్శంగా మహావతార్ నరసింహ మూవీ నిర్మాణాన్ని చెప్పకతప్పదు.